769) రామక్రియ

ప॥ అఖిలలోకైకవంద్య హనుమంతుడా సీత- । శిఖామణి రామునికి జేకొని తెచ్చితివి ॥

చ॥ అంభోధి లంఘించితివి హనుమంతుడ । కుంభినీజదూతవైతివి గురుహనుమంతుడ ।
గంభీరప్రతాపమున గడగితివి । జంభారిచే వరములు చయ్యన నందితివి ॥

చ॥ అంజనీదేవకుమార హనుమంతుడ । కంజాప్తఫలహస్త ఘనహనుమంతుడ ।
సంజీవని దెచ్చిన శౌర్యుడవు । రంజితవానరకులరక్షకుడవైతివి ॥

చ॥ అట లంకసాధించినహనుమంతుడ । చటులసత్వసమేత జయహనుమంతుడ ।
ఘటన నలమేల్మంగకాంతు శ్రీవేంకటేశుకు । దటుకన బంటవై ధరణి నిల్చితివి ॥